# కాలువ ద్వారా ప్రవహిస్తున్న నీటిని నిలిపి వేయాలి



**ప్రజాపక్షం/గుండాల;** నవాబుపేట రిజర్వాయర్ కాలువ ద్వారా విడుదల చేస్తున్న నీటిని తక్షణమే నిలిపి వేయాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవాబు పేట రిజర్వాయర్ కాలువ ద్వారా గుండాల మండల వ్యాప్తంగా సాగుకు విడుదల చేస్తున్న నీటిని తక్షణమే నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామాలలో కుంటలు, చెరువులు నిండుకుండలను తలపిస్తున్న నేపథ్యంలో ఇప్పుడు రిజర్వాయర్ కాలువల ద్వారా నీటిని విడుదల చేయడం వల్ల సాగుకు ఎటువంటి ఉపయోగం లేదని రిజర్వాయర్‌లో నీటిని నిల్వ ఉంచి నీటి ఎద్దడి ఉండే మార్చి, ఏఫ్రిల్ నేలలలో సాగుకు నీటిని అందించడం ద్వారా పంటలకు సకాలంలో నీరు అంది పంటలు సంవృద్ధిగా పండే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. సాగుకు నీరు అవసరం లేని సమయంలో నీటిని విడుదల చేసి నీటిని వృదా చేయడం వల్ల రిజర్వాయర్ ఎండిపోయి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని తక్షణమే ప్రభుత్వం, అధికారులు రిజర్వాయర్ కాలువ ద్వారా విడుదల చేస్తున్న నీటిని నిలిపివేయాలని ఆయన కోరారు.



# ప్రయాణాలు సాఫీగా సాగేందుకు ఏర్పాట్లు

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ దృష్ట్యా ప్రయాణాలు సాఫీగా సాగేందుకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ల్ సంక్రాంతి పండగ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, ప్రయాణాలు సాఫీగా సాగేందుకు ముందస్తు ఏర్పాట్లపై జిల్లా పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, జాతీయ రహదారి అధికారులతో జిల్లా ఎస్‌పి కె నరసింహతో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు హైదరాబాద్ నుండి స్వగృహాలకు వెళ్లేందుకు అధిక మొత్తంలో వాహనాలను ఉపయోగిస్తారు. కాబట్టి జాతీయ రహదారి 65పై నుండి నల్లబండగూడెం వరకు యూటర్న్‌లను తాత్కాలికంగా మూసివేసి ప్రత్యామ్నాయ రోడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. సూర్యాపేట పట్టణంలో ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాల, అంజనాపురికాలనీ, ఈనాడు కార్యాలయం, కోదాడ వై జంక్షన్, రామాపురం క్రాస్ రోడ్డుల వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్‌ల వద్ద ట్రాఫిక్ ఆగకుండా ప్రత్యామ్నాయం రోడ్డు రెండు వాహనాలు సాఫీగా వెళ్లేలా వెడల్పు చేయాలని, ఖమ్మంకి వెళ్లే దగ్గర యూటర్న్ కాకుండా చక్కగా వెళ్లేలా రోడ్డు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. గుంపుల, తిరుమలగిరి, మునగాల, ఆకుపాముల, కోమరబండ క్రాస్ రోడ్డు, రామాపురం క్రాస్ రోడ్డు యూ టర్న్‌లలో ఎలాంటి సంఘటనలు జరగకుండా బ్లింకింగ్ లైటింగ్, రేడియం స్టిక్కర్, సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని నుండి రామాపురం క్రాస్ రోడ్డు వద్దకు 24/7 అందుబాటులో ఉండేలా పెట్రోలింగ్ వెహికల్, అంబులెన్స్, ట్రోయింగ్ వెహికల్, క్రేన్, మెకానిక్‌లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. భారీ వాహనాలు ట్రాఫిక్ ఉండే సమయంలో రహదారులపై వెళ్లకుండా ఉండేందుకు హోల్డింగ్ ఏరియాను గుర్తించాలని జాతీయ రహదారుల అధికారులకు ఆదేశించారు. పండుగ రద్దీ సమయంలో పరిశ్రమలకు చెందిన భారీ వాహనాలు రోడ్డుపైకి వెళ్లకుండా ప్రత్యామ్నాయ రోడ్లను చూసుకునేలా పరిశ్రమ యజమానులకు సూచించాలని ఆదేశించారు. హోటల్స్, దాబాల వద్ద రోడ్లపై వాహనాలు నిల్వనీయకుండా హోటల్స్ దాబా యజమానులకు తెలియజేయాలని పోలీసు అధికారులకు సూచించారు. పండగ ముందు నాలుగు రోజులు తర్వాత నాలుగు రోజులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు రాయినిగూడెం వద్ద యూటర్న్ మూసివేయడంతో ఖమ్మం నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలు చివ్వెంల నుండి గాని, ఐలాపురం నుండి గాని సూర్యాపేట పట్టణంలోకి వచ్చి హైదరాబాద్ వెళ్లాలని, అలాగే జనగాం, సిద్దిపేట వైపు వెళ్లే వాహనాలు కుడకుడ రోడ్డు నుండి ఐలాపురం మీదుగా బాలెంల వద్ద జనగాం రోడ్డులోకి ప్రవేశించాలని సూచించారు. సోమవారం సాయంత్రంలోపు జాతీయ రహదారులపై అన్ని భద్రతా నియమాలు పాటిస్తూ సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్, లింకింగ్ లైట్స్, లైటింగ్, ప్రత్యామ్నాయ రోడ్లు, రోడ్లకు మరమ్మత్తులు లాంటివి ఏర్పాట్లు చేయాలని మంగళవారం రోజు మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారులు పర్యవేక్షించి ఆడిటింగ్ చేయడం జరుగుతుందన్నారు. సూర్యాపేట జనరల్ ఆసుపత్రి, కోదాడ 100 పడకల ఆసుపత్రి నందు 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండేలా ట్రామా కేర్ సెంటర్ నందు సేవలు అందించాలని, మునగాలలో కూడా వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీ ఉంటునందున పశువులను రోడ్లపైకి రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లాలో ప్రయాణికుల కొరకు రెవెన్యూ, పోలీసు, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, రవాణా శాఖ అధికారులతో 24 గంటలు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా ప్రయాణికులకు ఎలాంటి సమస్య లేకుండా సాఫీగా ప్రయాణం చేసేలా చూడొచ్చని తెలిపారు. జిల్లా ఎస్‌పి కె నరసింహ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా జాతీయ రహదారులపై ట్రాఫిక్ అధికంగా ఉంటుంది కాబట్టి గుంటూరు వెళ్లే వాహనాలు నార్కెట్‌పల్లి నుండి నల్లగొండ, మిర్యాలగూడ మీదుగా వెళ్లాలని, రాజమండ్రికి వెళ్లే వాహనాలు నకిరేకల్లు, అర్వపల్లి మీదుగా ఖమ్మం రహదారిలోకి అలాగే రాయినిగూడెం వద్ద ఖమ్మం బైపాస్‌లోకి వెళ్లాలని సూచించారు. ముఖ్యమైన జంక్షన్‌ల వద్ద 24 గంటలపాటు పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటూ ట్రాఫిక్ నియంత్రించడం జరుగుతుందని, ఖమ్మం బైపాస్ రోడ్డు వెళ్లే దగ్గర విజయవాడ వాహనాలు యూటర్న్ కాకుండా తాత్కాలికంగా చక్కగా రహదారి ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ కంట్రోల్ చేయడం జరుగుతుందని, జాతీయ రహదారులపై లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఆర్‌డిఓ వేణుమాధవ్, డిఎస్‌పి ప్రసన్నకుమార్, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, ఆర్‌టిఓ జయప్రకాశ్ రెడ్డి, జాతీయ రహదారి అధికారి శ్రవణ్, అధికారులు, సిబ్బంది హాజరైనారు.

# రంగాపురం తండవాసుల గోస

## రోడ్డు కోసం యేండ్లుగా ఎదురుచూపులు...



**ప్రజాపక్షం/మోతె :** రోడ్డు కోసం యేండ్లుగా ఎదురుచూస్తున్న రంగాపురం తండ వాసులు. మండల పరిధిలోని మారుమూల గ్రామం నర్సింహాపురం అవాస గ్రామం రంగాపురం తండ. మండల కేంద్రానికి సుమారు ముప్పై ఐదు కిలో మీటర్ల దూరం ఉంటుంది. నర్సింహాపురం గ్రామానికి ఒక ప్రాముఖ్యత ఉంది. సూర్యాపేట నియోజక వర్గంలో మోతె మండలం ఉండగా 1999వ సంవత్సరంలో నర్సింహాపురం గ్రామవాసి దోసపాటి గోపాల్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అంతకు ముందు నర్సింహాపురం గ్రామ సర్పంచ్‌గా కొనసాగారు. నాటి నుంచి నేటికి నర్సింహాపురం గ్రామానికి సుమారు ఏడు మంది సర్పంచ్‌లు మారినా ఈ రోజుకు గ్రామ రహదారి స్థితిగతులు మారడంలేదని రంగాపురం తండవాసులు గోసపడుతున్నారు. సూర్యాపేట నియోజక వర్గంలో ఆకారపు సుదర్శన్, ఆ తరువాత దోసపాటి గోపాల్, వేదాసు వెంకయ్యలు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. మోతె మండలం కోదాడ నియోజక వర్గంలోకి మారిన మూడు పర్యాయాలు ఒకసారి ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మరొక దఫా బొల్లం మల్లయ్య యాదవ్, ప్రస్తుతం ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి సుమారు 78 సంవత్సరాలు గడిచిన మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం లేక అనేక అవస్థలు పడుతున్నారు. నర్సింహాపురం గ్రామం నుంచి మండలానికి ఒకసారి ఎంపిపిగా మరొక సారి జడ్‌పిటిసిగా పదవులు అనుభవించిన శీలం ఉమ సైదులు రంగాపురం తండకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయక పోవడంతో తండవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన ఎంపిపి పదవికాలం విధులు నిర్వహించిన నేరేడువాయి ఎంపిటిసిగా గెలుపొందిన ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి తన పరిధిలో గ్రామం కావడంతో ప్రతి ఒక్కరు చర్చించుకుంటున్నారు. అంగట్లో అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్లుగా అధికారంలో ఉన్న నేతలు ఆదుకునే వారు కరువైనట్లు కనిపిస్తున్నది నాయకుల తీరు. ప్రస్తుతం ఐటిడిఏ నిధులతో రోడ్డు నిర్మాణం పనులు సుమారు సంవత్సరం గడిచినా చేసిన పనులకు డబ్బులు రాకపోవడంతో కంకరపోసి బిట్ రోడ్డు వేయడంలేదని గ్రామస్తులు ఆరోపించారు. మట్టిపోసిన వర్షాలకు కొట్టుకొని పోవడంతో కల్వర్ట్ వద్ద పూర్తిగా మట్టిపోవడంతో గూనలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా రంగాపురం రోడ్డుకు మోక్షం వస్తుందో లేదో వేచి చూడాలి మరి.

**గ్రామస్తుడు గుగులోతు నరేష్ వివరణ...**



ఎంత ఆపదైన ఎంత కష్టం అయిన ఇబ్బందులు పడుతున్నాము. మా ఓట్లు అవసరం ఉన్నప్పుడల్లా ఈసారి తప్పకుండ రోడ్డు వేస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత మమ్ములని పట్టింప్పకున్న వారేలేరని ఆవేదన వ్యక్తం చేశారు.

## నేటీ నుంచి టెట్ పరీక్షలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఈ నెల 4 నుండి 20 వరకు జిల్లాలో జరగనున్న తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.నల్గొండ జిల్లా కేందంలోని నేతాజీ నగర్ లో ఉన్న ఎస్‌పిఆర్ హైస్కూల్‌లో ఈ నెల 4 నుండి 20 వరకు ఉదయం 9 గంటల నుండి 11.30 వరకు, మధ్యా హ్నం 2.00 గంటల నుండి సా యంత్రం 4.30 వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు.టెట్ సందర్భంగా పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బిఎన్ఎస్ఎస్,2023లోని సెక్షన్ 163 ప్రకారం నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని తెలిపారు. పరీక్షా సమయాల్లో కేంద్రం సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లను తప్పనిసరిగా మూసివేయాలని ఆయాస న ఆదేశించారు. తహసీల్దార్,సంబంధిత అధికారులు నిరంతర నిఘా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** గర్భిణీలు, బాలింతలు సరైన పౌష్టికాహారాన్ని తీసుకొని పుట్టే బిడ్డలకు పౌష్టికతను అందజేయాలని రామన్నగూడెం గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. శనివారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో భాగ్యలక్ష్మి కమిటి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చేతులమీదుగా గర్భిణీలకు, మహిళలకు పోషక ఆహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవీందర్, అంగన్‌వాడీ టీచర్ పుష్పలత, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, ఏఎన్ఎం గిరిజ, వార్డు సభ్యులు శారద, నాగరాజు, మూడవత్ తనీష్, లతీఫ్, సరిత, రామకృష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా ఓటర్ జాబితా



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** త్వరలో జరగబోయే మున్సిపాలిటి ఎన్నికలకు సంబంధించి ఇటీవలే విడుదల చేసిన ఓటర్ జాబితాలో ఓటర్ల పేర్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. ఈ విషయమై శనివారం కమిషనర్ శ్రీనివాసరెడ్డికి పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 28 వార్డులకు గానూ విడుదల చేసిన ఓటర్ జాబితాలో అనేక మంది పేర్లు తారు మారయ్యాయని, ఎవరింట్లో ఓటుంటే ఆ ఇల్లు ఏ వార్డులో ఉంటే అ వార్డులోనే ఉంటుందని పదే పదే చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మ, వట్టెపు సైదులు, తుమ్మకొమ్ము యోన, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, ఎలక సోమయ్య, దుగ్గి వేణు, వట్టికూటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత



**ప్రజాపక్షం/మోతె :** రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, బాధ్యతతో రోడ్లపై వాహనాలను నడుపాలని మోతె ఎస్ఐ టి అజయ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత మాసోత్సవంలో పాల్గొని మాట్లాడారు. జనవరి 1 నుంచి 31 వరకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్, డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. అనంతరం వాటిపై పోలీసు కళా బృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ క్రాంతి కుమారి, హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, కళాకారులు యల్లయ్య, గోపయ్యచారి, సత్యం, కృష్ణ, గురులింగం, నాగార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేయనున్న అభ్యర్థులు సత్తా చాటాలని టీఎస్ ఆగ్రోస్ మాజీ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్థలు పిలుపునిచ్చారు. శనివారం రెడ్డికాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడలో బీఆర్ఎస్ క్యాడర్ పటిష్టంగా ఉందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెశారని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వార్డుల వారీగా ఓటర్ల డ్రాఫ్టలను పరిశీలించుకోవాలని సూచించారు. వారు ఇన్‌చార్జిలు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈనెల 5లోపు అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా తెలపాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా నేతలు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, ఎండి.మగ్ధుంపాషా, ఇలియాస్‌ఖాన్, మాజీద్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, హమీద్ షేక్, పెండ్యాల పద్మ, కొదాటి రమా, ధూలిపాల కళావతి, షహనాజ్‌బేగం, పలారపు సత్యనారాయణ, కుర్ర చైతన్య, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, బల్లెం అయోధ్య, సాధినేని శ్రీనివాస్‌రావు, షోయబ్ పాల్గొన్నారు.

# సర్పంచ్‌లు గ్రామాలాభివృద్ధికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/కోదాడ:** స్థానిక సంస్థలకు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు గ్రామాలాభివృద్ధికి కృషి చేయాలని టిడిపి రాష్ట్ర నాయకులు ఓరుగంటి ప్రభాకర్, ముత్తినేని సైదేశ్వర రావు లు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన 5 సర్పంచులు, 7 ఉప సర్పంచులు, 46 మంది వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ గెలుపుతో కోదాడలో పార్టీ బలోపేతంగా ఉందని మరొకసారి రుజువైందన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న మున్సిపల్, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీ సిద్దాంతాలపై నమ్మకంతో గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాల్లో మౌళిక సదుపాయల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చల్లా గురవయ్య, వేమూరి సతీష్, చక్రాల ఉమా పిచ్చయ్య, అక్కినపల్లి శ్రీరాములు, సీనియర్ నాయకులు బయ్యా నారాయణ, కొల్లు నర్సయ్య, కృష్ణారావు, కోడే వాసు, ఉప్పగండ్ల శ్రీను, గుండు నాగేశ్వరరావు, చాపల శ్రీను, సత్యనారాయణ, పిట్టల శోభన్‌బాబు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు జెర్సీల అందజేత




**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ యాజమాన్యం శనివారం జెర్సీలను అందజేసింది. పట్టణంలో జరుగుతున్న 5వ చిట్యాల ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు పాఠశాల వ్యవహర్త జెర్సీలను అందజేసిన అనంతరం మాట్లాడుతూ పట్టణ యువత చెడుదారులు పట్టకుండా తమ వ్యక్తి గత జీవితాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. తమ ఉద్యోగ, వ్యాపార, విద్య విషయాల పట్ల అంకితభావంతో ఉంటే జీవితంలో విజయాలు సాధించడానికి అవకాశాలుంటాయన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడాపోటీలలో పాల్గొనే క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని నరేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ఖలీద్, సుజన్, నాగరాజు, మహేష్, విజయభాస్కర్, సురేష్, నవీన్, అభిషేక్, గోపి, వెంకటేశ్, చింటూ, మహేష్, మహి, ప్రదీప్, రవి, నరేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరితధిలోని వెల్లంకి, గుండ్రంపల్లి బీటీ రోడ్డుకు సుమారు రూ.2 కోట్ల మంజూరు చేసి టెండర్లు పూర్తి కావడానికి కృషి చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి వెల్లంకి మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గుంతలుగా మారి అధ్వానంగా తయారై ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారడం తో విషయం ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి గ్రామ కాంగ్రెస్ నాయకులు తీసుకెళ్లడంతో ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. ఆ రోడ్డుకు టెండర్లు పూర్తి కావడంలో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు నకిరేకల్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.





## తేర్యాలలో శ్రమదానం

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మోటకొండూరు మండలంలోని తేర్యాలలో సర్పంచ్ మంత్రి లతా స్వామి ఆధ్వర్యంలో వీధులలో పిచ్చి మొక్కలు తీసేస్తూ శుభ్రపరుస్తూ శ్రమ దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమేష్, వార్డు సభ్యులు పల్లపు కనకరాజు, బాలగాని రాజు, ఆశ వర్కర్లు గంగుల అరుణ, అండెం లక్ష్మి, అంగన్వాడి టీచర్లు నల్ల రేణుక, బురెడ్డి సమత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## రుద్రమ చెరువు పరిశీలన

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి మండలంలోని వెలుగుపల్లిలోని రుద్రమ చెరువును తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత శనివారం పరిశీలించారు. రుద్రమ చెరువు నీటి సామర్థ్యాన్ని స్థానికులతో అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా చెరువును రిజర్వాయర్ చేస్తామని కాలం వెళ్లదీశారు తప్ప అమలుకు నోచుకోవడం లేదని స్థానికులు వివరించారు. అనంతరం రుద్రమ చెరువు నీటిని చూసి ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అలాగే తుంగతుర్తి మండల పరిధిలోని వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని పరిశీలించి ఆమె మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రెండు సార్లు శంకుస్థాపన చేసినప్పటికి పనులు మాత్రం పూర్తికాలేదని ఇన్ని సంవత్సరాలు ఆసుపత్రి నిర్మాణం పెండింగ్‌లో ఉండడం చాలా భాదాకరమన్నారు.

## గర్భిణీలకు శ్రీమంతం వేడుకలు



**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ రాష్ట్ర సంప్రదాయంతోనే గర్భిణీలకు శ్రీమంతం వేడుకలు నిర్వహించినట్లు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలత అన్నారు. శనివారం మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్ 3లో అంగన్‌వాడీ టీచర్ హమీదా ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతం వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు ప్రతిరోజు పోషకాహారం తీసుకోవాలని, ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించి, సురక్షిత ప్రసవానికి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మాతృత్వానికి గౌరవం ఇస్తూ, సంప్రదాయ పద్ధతుల్లో గర్భిణీలకు అశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్వేత, అంగన్‌వాడీ టీచర్లు సునిత, సుధారాణి, షాబాన, పలువురు మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరి

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని కోదాడ మోటార్ వాహనాల వెహికల్ ఇన్స్‌పెక్టర్ జిలానీ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని సిటి సెంట్రల్ పాఠశాలలో రోడ్డుభద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు హెల్మెంట్ ధరించకపోవడం సీటు బెల్టు పెట్టుకోకపోవడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడంతోనే ఈ ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వాహనాల ఇన్స్‌పెక్టర్ జిఆర్ చరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## శ్రమదాన కార్యక్రమం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలో కొమ్మాయిగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కోటమైసమ్మ గుడి దగ్గర వున్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ని పరిశీలించి, మరమ్మతులు చేయాలనీ అదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, గ్రామ కార్యదర్శి, గ్రామ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/రామన్నపేట :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశంని రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నంద్యాల బిక్షం రెడ్డి, మాజీ జెడ్పిటిసి పున్న జగన్మోహన్, కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, మాజీ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి, పూస బాలకిషన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, శెంబాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంకిలో శ్రమదానం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని వెల్లంకి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య శ్రమదానం కార్యక్రమాన్ని సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎస్‌బీఐ బ్యాంక్ ప్రాంగణంలో గల గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పారిశుద్ధ్య, శ్రమదాన కార్యక్రమంలో సర్పంచ్ రాధాశ్రీనివాస్‌తోపాటు వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మోహన్, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** నల్గొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్న విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన 2026లో మండల కేంద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్ కు చెందిన ఏడవ తరగతి విద్యార్థి అశోక్ గణిత శాస్త్ర ప్రదర్శన దత్తాంశ సేకరణ విభాగంలో జిల్లా స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచి శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి చేత బహుమతి అందుకున్నాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వర్‌రావు తెలిపారు. గైడ్ టీచర్ కట్టెబోయిన శ్రీనివాస్‌ను ప్రధానోపాధ్యాయులు అభినందించారు.



# గరిక ఫౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల కేంద్రంలో గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్పిఎఫ్ క్రికెట్ టోర్నమెంట్ స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గరిక సత్యనారాయణ మాట్లాడుతూ యువత క్రీడలలో ముందంజ ఉండాలని, క్రీడల ద్వారా ఆరోగ్య ఉల్లాసానికి ఎంతో దోహదపడుతుందని, చెడు మార్గాలకు వెళ్లకుండా యువత ముందుండి రాబోయే భావి తరాలకు ఒక దిక్సూచిగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జమీరుద్దీన్, జెల్ల వెంకటేశం, సాల్వేర్ అశోక్, నాసర్,



బొడ్డు సురేందర్ రావు, మోటే రమేష్, అన్వర్, కోట సుధాకర్, మోటే మహేష్, గొరిగ శేఖర్, కొమ్ము శేఖర్, అజార్, బండ లింగస్వామి, డేవిడ్, శేఖర్, రాపోలు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దభావి శాఖింపల్లి అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** పెద్దభావి శాఖంపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం నూతన పాలక వర్గం కృషి చేస్తుందని గ్రామ సర్పంచ్ ఎర్పుల రజిత శ్రీరాములు అన్నారు. మోటకొండూరు మండలంలోని పెద్దభావి (చాకంపల్లి) గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణం కోసం పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం గ్రామ పాలక వర్గం కృషి చేస్తుందని, గ్రామ అభివృద్ధి కోసం అన్ని పార్టీల వారు కలసి పని చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని అన్నారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చేపూరి అంజి రెడ్డి, డిఇఇ, ఏఈ, టిఏ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులపై వినియోగదారుల అభిప్రాయ సర్వే

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండల పరిధిలోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ పీజీ కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు 'ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులపై వినియోగదారుల అభిప్రాయ సర్వే' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామీణ ప్రాంతం అయినా రాయగిరి వెళ్లి తాము తయారు చేసినటువంటి ప్రశ్నావళి పత్రంలో ఉన్న ప్రశ్నలు అడిగి సమాధానాలు సేకరించారు. ఈ ప్రశ్నల్లో భాగంగా వినియోగదారుని కొనుగోలు శక్తి, మార్కెట్లో ఉన్న వివిధ హెల్త్ కేర్ ఉత్పత్తుల నాణ్యత, ధర, బ్రాండ్, విశ్వసనీయతలను, ప్రకటన ప్రభావం వంటి అంశాలపై వినియోగదారుల అభిప్రాయాలను సేకరించారు. ఇలాంటి పరిశోధనాత్మక కార్యక్ర



మంలో యూనిటీ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు సోమ చందు, పి.గోవర్ధన్ రెడ్డి, యూనిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత, యూనిటీ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి శ్రీనివాస్, ఏవో పి.సునీత, హెచ్వోడి జి.సురేష్, ఉపాధ్యాయ బృందం వి.రాధ, సంపత్, నాగరాణి, డివి యమునా, ఉమా, క్రాంతి, పీ.లతా, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సద్దన్నం భుజించి ఆరోగ్యంగా జీవించవచ్చు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఎటువంటి మసాలాలు,ఆయిల్ లేకుండా ఉన్న సద్దన్నం చాలా బాగుందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఇటువంటి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సినీనటి నాగ దుర్గ అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్‌జి కళాశాల వద్ద ఉన్న మన సద్దన్నం సదనం ఫుడ్ స్టాల్ మెయిన్ బ్రాంచ్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా ఆమె పాల్గొని అక్కడ సద్దన్నం ఇతరులకు వడ్డించి తాను స్వయంగా తిని రుచి చూశారు.ఈ సందర్భంగా సినీనటి మాట్లాడుతూ చెద్దన్నం ప్రతి రోజు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఆనందంగా ఉండవచ్చు అని అన్నారు.మన సద్దన్నం నిర్వాహకులు కే.వై.గిరి మాట్లాడుతూ టీ,టిఫిన్ అనేది మన సాంప్రదాయం కాదని,అది విదేశీ అలవాట్లని,పురాతనమైన ఆహార పోలవాట్లలో సద్దనానికి చాలా ప్రాధాన్యత ఉన్నదని, అటువంటి ఆహారాన్ని తిని మన తాతలు 100,120 సంవత్సరాలు ఆరోగ్యంగా జీవించారని అన్నారు. అనంతరం నాగదుర్గను జ్ఞాపిక శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ఉద్యమకారులకు సన్మానం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి టౌన్ ఎస్‌వి కన్వెన్షన్‌లో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ప్రపోల్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నందనం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టియుజెఏసి అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్, కొండాపురం గణేష్, మొలుగు లక్ష్మయ్య, అల్లం పెల్లి శంకరయ్య, మట్ట ఆంజనేయులు గౌడ్, పొట్ట కిరణ్, బెల్లం అశోక్, మట్ట సైదులు గౌడ్, సుర్వి



కుమార్ గౌడ్, యాట అశోక్, కొండాపురం మొగులయ్య, అల్లంపల్లి లక్ష్మయ్య, మామిడి లింగారెడ్డి, రత్నం యాదగిరి , పోలేపక మైసయ్య, రచ్చ ప్రభాకర్, కాంచన పెల్లి అభిరామ్ పాల్గొన్నారు.



## ఆరోగ్యకరమైన జీవనశైలితో సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకోవడం ద్వారా మానసిక శ్రేయస్సు, సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని యూనిటీ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మానసిక శరీర ఆరోగ్య దినోత్సవం సందర్భంగా భువనగిరిలోని రాయగిరిలో యూనిటీ పీజీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటి ప్రపంచంలో ఒత్తిడి నుంచి బయటపడేందుకు మైండ్ బాడీ సమతుల్యత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సోమ చందు, పి.గోవర్ధన్ రెడ్డి, యూనిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత, యూనిటీ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి శ్రీనివాస్, ఏవోపి సునీత, హెచ్వోడి జి.సురేష్, ఉపాధ్యాయ బృందం వి.రాధ, సంపత్, నాగరాణి, డివి యమునా, ఉమా, క్రాంతి, పీ.లతా, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని వెల్లంకి గుండ్రంపల్లి బీటీ రోడ్డుకు సుమారు రూ.2కోట్లను మంజూరు చేసి టెండర్లు పూర్తి కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు వెల్లంకి గ్రామ మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గుంతలుగా మారి అధ్వాన్నంగా తయారై ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారడంతో విషయం ఎమ్మెల్యే వీరేశం దృష్టికి గ్రామ కాంగ్రెస్ నాయకులు తీసుకెళ్లడంతో ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు రూ.2కోట్లను మంజూరు చేయించారు. ఆ రోడ్డుకు టెండర్లు పూర్తి కావడంతో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే వీరేశంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామశాఖ అధ్యక్షుడిగా చిప్పలపల్లి శ్రీను

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వంగాల గ్రామ కాంగ్రెస్ నూతన కమిటిని శనివారం జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరిగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి ఆదేశాల మేరకు ఎన్నుకోవడం జరిగింది. మండల పార్టీ నూతన అధ్యక్షులుగా చిప్పలపల్లి శ్రీను, యూత్ అధ్యక్షులుగా కొత్తపల్లి నరేష్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎస్సి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిప్పలపల్లి సోమన్న, మహిళా అధ్యక్షురాలుగా పొన్నగని మంగమ్మ, వార్డు సభ్యులు నర్సింహా, సినియర్ నాయకులు యాదయ్య, రాజగోపాల్‌రెడ్డి, రాజశేఖర్, బాలనర్సయ్య, ఉపేందర్‌రెడ్డి, నర్సింహా, కిష్టయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూలీల పొట్ట కొట్టేందుకు...

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కూలీల పొట్ట కొట్టేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చి వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అవిజిక మిషన్ 2025 బిల్లు తీసుకవచ్చిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం ఇటీవల గ్రామ పంచాయితీ ఎన్నికల్లో వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేస్తూ సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలుపొందిన వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మట్టిపెల్లి సైదులు, పులుసు సత్యం పాల్గొన్నారు.





## ప్రభుత్వఅభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తాం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రభుత్వ పథకాలను మరింత ముందుకు తీసుక పోవడం కోసం జిల్లా కలెక్టర్ చేపడుతున్న కార్యక్రమాలకు అన్ని విధాలుగా సహకరిస్తామని నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత అన్నారు. నల్లగొండ జిల్లాకు నూతనంగా నియమితులైన కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ని పున్న కైలాష్ నేత మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజాపరిపాలన పేరుతో తెలంగాణ రాష్ట్రంలోపాలన కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కన్నారావు,జిల్లపల్లి పరమేశ్,నాగార్జున,సచిన్, వినీత్,కౌశిక్, తదితరులు పాల్గొనారు.

## నాణ్యమైన విద్య అందించాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఇంద్రియాల గ్రామ సర్పంచ్ ధీరావత్ వెంకటేష్ నాయక్ పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం ఆయన ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించి స్కూల్ ఆవరణలో నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు ఒకటి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టీ అదనపు క్లాసులు తీసుకోవాలని కోరారు. వార్డ్ మెబర్స్ ఎర్ర విక్రమ్, దొడ్డి సుదాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పంచాయితీ సెక్రటరీ ఆయన వెంట ఉన్నారు.

## గొర్రెలకు నట్టల నివారణకు చర్యలు

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** గొర్రెలలో వచ్చే నట్టల రోగ నివారణ రైతులు ప్రత్యేక చోరవ చూపి రక్షించాలని చాడ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. ఆయన శనివారం మోటకొండూర్ మండలంలోని చాడ గ్రామంలో నట్టల నివారణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెలిమేలి భూమయ్య, వార్డు మెంబర్లు ఎం.మహేష్, ఆర్.శ్రీశైలం, గొర్ల సంఘం అధ్యక్షులు రాజబోయిన యాదగిరి, పశువైద్యులు ఎం.అనిత, ఎల్ ఎస్ఎ ఈరబోయిన మహేందర్ యాదవ్, రైతులు సిద్ధులు ఐలయ్య, శ్రీశైలం, కృష్ణ, రాములు, ఎల్లయ్య, సోములు, ముత్యాలు, బాల్ నర్సయ్య, వెంకన్న, ఎం.మల్లేష్ పాల్గొన్నారు.



## వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం ముఖ్యం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం (రావే)లో భాగంగా లయోల అకాడమి హైద్రాబాద్‌కు చెందిన బిఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సువిద్యార్థులు గ్రామీణ వ్యవసాయ విధానాలు, స్థితిగతులను తెలుసుకుని గ్రామీణ భాగస్వామ్యం విశ్లేషణ కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు గడ్డిపల్లి కెవికె శాస్త్రవేత్త ఆదర్శ్ తెలిపారు. శనివారం గడ్డిపల్లి సోసైటీ నందు నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలను గ్రామపటం, వెన్ డయాగ్రమ్, పైచార్ట్ చిత్రల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించారు. గ్రామ వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణకు అచరిస్తున్న యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు అక్షిత్‌సాయి, ఎ.కిరణ్, రైతులు కోటయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నర్సింహా, సైదులు, భాను ప్రకాశ్, విద్యార్థులు శ్రీనిధి, మాధురి, ప్రణతి, బృంద, రష్మీ, ప్రసన్న పాల్గొన్నారు.

## ఎన్‌ఏఎల్‌ఎస్‌ఏ పథకంపై అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/చివ్వేంల :** పేదరిక నిర్మూలన పథకాల ప్రభావవంతమైన అమలు (ఎన్‌ఏఎల్‌ఎస్‌ఏ) పథకం 2015పై అవగాహన కలిగి ఉండాలని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి రజిత గోపు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటి ఆధ్వర్యంలో మండలంలోని పాండ్యనాయక్ తండలో ఎన్‌ఏఎల్‌ఎస్‌ఏ పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఉన్నటువంటి పథకాలు తెలుసుకొని గ్రామ ప్రజలు అభివృద్ధిలోకి రావడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఏదైనా సమస్య వస్తే కోర్టులు, పోలీస్ స్టేషన్‌లు అనకుండా గ్రామంలోనే కూర్చొని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని పిల్లలకు తెలియజేయాలని లేనిచో వారు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తారని తెలిపారు. న్యాయ సలహాల కోసం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటి ద్వారా ఉచితంగా అందించబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొంపల్లి లింగయ్య, సుంకరబోయిన రాజు, గుంటూరు మధు, బొల్లెద్దు వెంకటరత్నం, గ్రామ సర్పంచ్ ధరావత్ భద్రమ్మ హనుమ తదితరులు పాల్గొన్నారు.

## జల దోపిడీపై తెలంగాణలో మరో ప్రజా ఉద్యమం

**ప్రజాపక్షం/దేవరకొండ;** అసెంబ్లీ సాక్షిగా స్పీకర్ వైఖరి దారుణమని, తెలంగాణ శాసనసభ రోజురోజుకు విలువలు కొల్పోతుందని శాసన సభనా లేక గాంధీ భవనా అన్న చందంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీంద్రకుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ నడుపుతున్నారా సీఎల్పి మీటింగ్ నడుపుతున్నారా అనే ఆలోచనలో ప్రజలున్నారని సిఎం ను ప్రశ్నిస్తే మైక్ కట్ చేసి ప్రతిపక్షాల గొంతునొక్కుతున్న స్పీకర్ సభా సంప్రదాయాన్ని పాటించడం అన్నారు. అవినీతికి అఫిషియల్‌గా రేట్లు పెట్టి మరీ వసూళ్లు చేస్తున్న రేవంత్‌రెడ్డికి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. శాసన సభ నడుస్తున్న తీరు ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని, స్పీకర్ ఏకపక్ష వైఖరి, ప్రభుత్వ అప్రజాస్వామిక ధోరణి, అహంకారపూరిత వైఖరి నిరసనగా ఈ అసెంబ్లీ సమావేశాలను బిఆర్ఎస్ పార్టీ



పూర్తిగా బహిష్కరిస్తుందని అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి మాట్లాడని విధంగా రేవంత్‌రెడ్డి అసభ్య పదజాలంతో దూషిస్తున్నాడని ప్రజలు గమనించాలని అన్నారు. మూసి కంపంతా తన నోటి ద్వారా రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతున్నాడని రేవంత్‌రెడ్డికి డబ్బా కొట్టడానికా సభ్యులు సభకు వచ్చేదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు బిల్యానాయక్, టివిఎన్‌రెడ్డి, ఆంజనేయులు, వల్లపు రెడ్డి, సుభాష్, రవికుమార్, రాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువతీ యువకులను ప్రోత్సహించాలి

**ప్రజాపక్షం/చండూరుః** క్రీడా రంగాలలో గ్రామీణ యువతీ యువకులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుతో జనవరి7నుండి గ్రామీణ క్రీడాకారులతో క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు మెగా క్రీడోత్సవం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి తెలిపారు. శనివారం చండూరు మున్సిపాలిటీలోని భారతీచంద్ర గార్డెన్‌లో జరిగిన భువనగిరి పార్లమెంట్ క్రీడోత్సవం సన్నాహక సమావేశానికి వారు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు అన్ని మండల కేంద్రాలలో వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ ,మహిళలకు కోకో క్రీడాపోటీలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడాపోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ బహుమతులను అందజేస్తామని



అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ బూడల బిక్షంగౌడ్, నాయకులు కోమటి వీరేశం , పిట్టాల శ్రీనివాస్ , బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు , బిజెపి చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, రాజేంద్ర నాయక్, దాచేపల్లి నర్సింహ్మారావుల ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులను అవమానించడం సరికాదు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** శుక్రవారం జరిగిన కొండమల్లేపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులందరికి సమాచారం ఇవ్వకుండా కొంతమందికి మాత్రమే సమాచారం ఇచ్చి, మరికొంత మంది బిఆర్ఎస్ సర్పంచుల మద్దతు తీసుకొని ఏకపక్షంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిని ఎన్నుకోవడంను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేశ్యతండా సర్పంచ్ రమావత్ రాజునాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గుడితండా సర్పంచు కృష్ణ, వడ్త్య తండా సర్పంచు సర్దార్‌నాయక్, దోనియాల సర్పంచ్ రామకృష్ణ, గుమ్మడవల్లి సర్పంచు సుమలత, చింతచెట్టుతండా సర్పంచు రమేష్‌నాయక్‌లు కూడా ఖండించినట్లు తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/హాలియా:** ఇటీవల తాడిచెట్టు పైనుండి ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన కాట్నం లింగయ్య గౌడ్ కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు.ప్రమాదవశాత్తు మృతి చెందిన పాలెం గ్రామానికి చెందిన కాట్నం లింగయ్య గౌడ్ కు కౌండిన్య అసోసియేషన్ ప్రతినిధులు శనివారం మృతుని కుటుంబ సభ్యులను కలిసి వారికి రూ.20వేల ఆర్థిక సాయం అందించినట్లు తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న,బల్గూరి వెంకట్ గౌడ్ లు తెలిపారు.కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ సభ్యులు నాతిని గణేష్ మృతుడు లింగయ్య గౌడ్ కుటుంబ కుటుంబానికి చెందిన వివరాలు తెలుసుకుని ఈ మేరకు ఆర్థిక సాయం చేసినట్లు వారు చెప్పారు.ఈకార్యక్రమంలో మృతుని భార్య రంజిత, నర్సింగ్ సైదులు,కాట్నం పరమేష్, కాసాని సత్తయ్య, నాగరాజు, లింగయ్య, చెన్నయ్య, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏకే ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/హాలియా:** ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి ఆవిష్కరించారు.శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఏకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కట్టెబోయిన అనిల్ కుమార్ ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో ఆయన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ జానారెడ్డి ఆవిష్కరించి ఫౌండేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సంతోష్, సందీప్ , రవీందర్ రెడ్డి తదితరుడి పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రాజకుమార్



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వెలిదండ గ్రామానికి చెందిన మాశెట్టి రాజకుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అదేశాల మేరకు శనివారం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్‌గౌడ్, గరిడేపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నగరికంటి సతీష్ చేతుల మీదుగా రాజకుమార్ నియామక పత్రంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెనగాని వెంకన్న, నర్సింహరావు, రఘు, నాగరాజు పాల్గొన్నారు.



## అంతిమయాత్ర

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన దోర్నాల మధుసూదన్(40) తండ్రి నరసింహ గుండెపోటుతో మృతి చెందారు. భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి శనివారం మృతుని పార్థిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్స్ గుండు మధు, బిఆర్ఎస్ నాయకులు చింతకింది కిరణ్, సీత శ్రవణ్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## రాకేష్‌కు ద్వితీయ బహుమతి



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నేషనల్ గ్రీన్ కార్ప్స్(ఎన్‌జిసి) ఆధ్వర్యంలో రాజాపేటలో నిర్వహించగా పుల్లె రాకేష్‌కు ద్వితీయ బహుమతి, క్యాష్ రావడం జరిగిందని పాఠశాల ప్రధానో పాధ్యాయులు కేతిరెడ్డి రఘురాం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి గైడ్ టీచర్ చొల్లేటి శ్రావణ్ కుమార్‌ను పుల్లె రాకేషును అభినందించారు.

## బస్ కోసం సర్పంచ్ వినతి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** లక్ష్మీదేవికాల్వ గ్రామానికి పాఠశాల వేలలో ఉదయం సాయంత్రం బస్ సౌకర్యం విద్యార్థులకు కల్పించాలని శనివారం గ్రామ సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి, మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్ రావులు సూర్యాపేట డిపో మేనేజర్‌ను కలిశారు. తిరుమలగిరి, చిర్రగూడూరు, కోటమర్తి, అడ్డగూడూరు, ధర్మారం, లక్ష్మీదేవి కాల్వ మీదుగా బస్సు వేయాలని కోరారు.

## మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కొండమల్లేపల్లి సర్పంచు పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు. శనివారం 3వ వార్డు సభ్యులు ముచ్చర్ల మాధవికరుణాకర్‌తో కలిసి ఆయన తిరుమల నగర్‌లో మహిళలకు ఈకార్యక్రమంలో సురకారపు చిన్నమారయ్యగౌడ్, ఆకుతోట లక్ష్మీనారాయణ, కామిశెట్టి వెంకటేశ్వర్లు, మీనారెడ్డి పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులకు అల్పాహారం




**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలో నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హంగర్ సర్వీస్ వీక్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఈ నెల 3 నుంచి11వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.తొలిరోజు మున్సిపల్ కార్మికులకు అల్పాహారం అందించారు.ఈ సందర్భంగా ఏవీఎం ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు,లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్,ఎంపీడీఓ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని లయన్స్ క్లబ్ సేవలను ప్రశంసించారు.తొలిరోజు అన్నదాతలుగా సిరి దంత వైద్యశాల డాక్టర్ కందాల వేణుగోపాల్ రెడ్డి,శ్రీ సాయి ఫిజియోథెరపీ డాక్టర్ కమలారెడ్డి సహకారం అందించారు.ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్,వృద్ధాశ్రమం ట్రస్ట్ చైర్మన్ ఎన్. రామ్మోహన్ రావు,జీఈటీ ఎర్ర శంభు లింగారెడ్డి,కార్యదర్శి సూర్యచంద్రరావు,కోశాధికారి అండెం వెంకన్న, క్లబ్ ప్రతినిధులు డి.సూర్యకుమార్, కోటగిరి రమేష్, మూర్తి,ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ ఉప్పల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సైన్స్ ఫెయిర్‌లో ఉద్దీపనకు బహుమతులు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణంలో రెండు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫయిర్‌లో నకిరేకల్ ఉద్దీపన వివియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటుతూ రెండు విభాగాల్లో జిల్లాస్థాయి ద్వితీయ బహుమతులు సాధించారు.ఈ ఫయిర్‌లో 6వ తరగతి విద్యార్థిని ఎం. ఐశ్వర్య స్మార్ట్ ఇరిగేషన్ (సూక్ష్మ నీటి పారుద) ప్రాజెక్టుతో,7వ తరగతి విద్యార్థి కే.అభివర్ధన్ నేచురల్ చాక్లెట్స్ (సహజ స్వీట్స్) ప్రాజెక్టుతో ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు.ఉద్దీపన పాఠశాల నుంచి మొత్తం 9 మంది విద్యార్థులు వివిధ ప్రాజెక్టులతో పోటీల్లో పాల్గొన్నారు. బహుమతులు గెలుపొందిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి,సైన్స్ ఫయిర్ కమిటీ సభ్యులు అభినందించి బహుమతులు అందజేశారు.పాఠశాల స్థాపించి రెండేళ్లలోనే జిల్లా స్థాయిలో బహుమతులు సాధించడం గర్వకారణమని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ గంగాధరి భద్రయ్య,కోఆర్డినేటర్ సతీష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# శిలాఫలకాలు కూల్చినా అభివృద్ధి చెరగదు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను కాంగ్రెస్ గూండాలు ధ్వంసం చేసిన మాత్రాన అభివృద్ధి చెరిగిపోదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు.శనివారం మండలం మోదినిగూడెం గ్రామంలో ధ్వజమైన బిఆర్ఎస్ దిమ్మ నుఆయనపరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శిలాఫలకాలు కూల్చినంత మాత్రాన బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చెరపలేరని స్పష్టం చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. రెండేళ్ల పాలనలో కొత్తగా చేసింది ఏమీ లేదని, కేసీఆర్ హయాంలో మంజూరైన పనులకే శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేసి కాలయాపన చేస్తోందన్నారు.గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు అధికార మదంతో బెదిరింపులు,దందాలకుపాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ మాధ ధనలక్ష్మి నగేష్,మండల పార్టీ అధ్యక్షులు ప్రగడపు నవీన్ రావు,ప్రధాన కార్యదర్శి నోముల కేశవ రాజు,మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి,మాజీ జడ్పిటీసీ తరాల బలరాం సర్పంచ్ గొర్ల వీరయ్య పాల్గొన్నారు.

## యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండల శాఖ యుటిఎఫ్ నూతన క్యాలెండర్‌ను శనివారం మండల విద్యాశాఖాధికారి నకిరేకంటి రవి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలో సమస్యలు లేకుండా చూసుకుని మంచి విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని వెంకన్న, లింగయ్య, జి రాంబాబు, విజయ్ కుమార్, రాంజీ, మనోహర్, బిక్షం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నక్ష బాటను పునరుద్ధరించాలి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండల కేంద్రంలోని జీయపల్లి వరకు పూర్వం నడిచిన నక్ష బాటను పునరుద్ధరించాలని శనివారం తాసిల్దార్‌కు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్ దేవస్థాన కమిటీ చైర్మన్ పండుగ రాజు, గ్రామ వార్డు సభ్యులు, యువకులు అందరు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైసమ్మ గుడి నుండి జీయపల్లి వరకు వెళ్లే నక్షబాటను సర్వే చేయించి బౌండరీలు పాతాలని కోరారు.



## పోపా కాలమానిని ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పద్మశాలి అఫీషియల్స్ ప్రొఫషనల్ అసోసియేషన్ (పోపా) నల్లగొండ జిల్లా ,శీ భృగువంశీ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోపా నల్లగొండ జిల్లా ప్రచురించిన 2026 నూతన సంవత్సర కాలమానిని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ తన చాంబర్లో ఆవిష్కరించారు.అనంతరం నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్లకు పోపా జిల్లా అధ్యక్షుడు రావిరాల నర్సయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపని వెంకటేశ్వర్లు,ఆనందపు ఆదినారాయణ,పున్న రవీందర్,చిటిప్రోలు యాదగిరి,కర్నాటి నారాయణ,చిలుకూరి పరమాత్మ,పున్నమి అంజయ్య,మద్దూరి శ్రీహరి,జెల్ల పుల్లయ్య పాల్గొన్నారు

## ఆపద్బాంధవ్ ఫౌండేషన్ అండ



**ప్రజాపక్షం/మాడుగులపల్లి :**ఆపద్బాంధవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కన్నెకల్ గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.దేశానికి తొలి మహిళా అధ్యాపకురాలు మహాత్మా సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహనీయులకు నివాళులర్పిస్తూ రక్తదాన కార్యక్రమం నిర్మించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ రక్త దాన శిబిరాన్ని నల్గొండకు చెందిన రక్ష బ్లడ్ సెంటర్ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐపిసి చైర్మన్ మారేపల్లి లక్ష్మి రెడ్డి,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాటేపల్లి కొండల్,వార్డ్ సభ్యులు అఖిల్ రెడ్డి,ఫౌండేషన్ అధ్యక్షులు పంజాల శశికుమార్ ఉపాధ్యక్షులు గణేష్ సభ్యులు బంధారపు నరేష్,గంటెకంపు తేజ పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు




**ప్రజాపక్షం/బీబీనగర్ :** మద్యం సేవించి వాహనాలు నడపిప్రమాదాలకు గురి కావద్దని యాదాద్రి భువనగిరి జిల్లా ట్రాఫిక్ సిఐ మధుసూదన్, టోల్ ప్లాజా జిఎం నాగేశ్వరరావు అన్నారు. శనివారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా బీబీనగర్ మండలం గూడూరు యాదాద్రి టోల్ ప్లాజా వద్ద సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి అనుమతించిన స్పీడ్‌తో వెళ్లాలని ఇద్దరి కంటే ఎక్కువ మందిని ఒకే వాహనంపై ప్రయాణం చేయరాదని తెలిపారు. ఆటో కారు. లారీ డ్రైవర్లు సీటు బెల్టు ధరించి అనుమతించిన వేగంతోనే వాహనాలు నడపాలని జనావాసములు ఉన్నచోట వాహనం నెమ్మదిగా నడపాలని వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్‌తో మాట్లాడకూడదని వారు తెలిపారు. అంతే కాకుండా భద్రతా నియమాలు పాటించినప్పుడే ప్రమాదాలు నివారించవచ్చని వారన్నారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా మేనేజర్ నాగేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మ ణ్, టోల్ ప్లాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు ఘనంగా సన్మానం

**ప్రజాపక్షం/వలిగొండ :** చౌటుప్పల్ మల్లికార్జున స్కూల్ కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కొమ్మయిగూడెం సర్పంచిగా ఎన్నికైన సందర్భంగా శనివారం ట్రాస్మా నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రట్రాస్మా ఉపాధ్యక్షులు కృష్ణారావు, జిల్లా నాయకులు గురునాథపల్లి మల్లేశం, మండల అధ్యక్షులు కృష్ణంరాజు, ఎండి సయ్యిద్ షమీము, శ్రీనివాస్, ట్రినిటీ స్కూలు ప్రిన్సిపాల్ మంజుల, గోదాదేవి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.





సూర్యాపేట టౌన్


పాలకవీడు


కోదాడ


చిట్యాల


మిర్యాలగూడ


మిర్యాలగూడ


మిర్యాలగూడ


అర్వపల్లి


వలిగొండ


రామన్నపేట


కొండమల్లేపల్లి


భువనగిరిరూరల్


భువనగిరిరూరల్:


రామన్నపేట


రామన్నపేట


రామన్నపేట


నల్లగొండ టౌన్


నల్లగొండ టౌన్


గుండాల


హాలియా


బీబీనగర్


రామన్నపేట


దేవరకొండ


నల్లగొండ టౌన్


గరిదేపల్లి


నాంపలి



మునుగోడు



**చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 196వ జయంతి జయంతి సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలు విద్యాసంస్థల్లో, మండల అఫీసులు, కాలేజీల్లో,పలువురు రాజకీయ నాయకులు శనివారం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.**

# శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం

**ప్రజాపక్షం/యాదాద్రి :** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రంలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు, సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించారు. అనంతరం సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు



సమర్పించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మానేపల్లి రామారావు, మురళీకృష్ణ, గోపీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సంతాపం..

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో శనివారం సీపీఎం కేంద్ర కమిటి మాజీ సభ్యులు, శాసనమండలి మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు సమీప బంధువు మిరియాల రామచంద్రం మరణించగా పరామర్శించి శ్రద్ధాంజలి గటించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ మిరియాల భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, బడుగు రమేష్, భారత మృత్యుంజయ ఉన్నారు.

## కరపత్రాలు ఆవిష్కరించిన సర్పంచ్ జన్నె సిద్దులు



**ప్రజాపక్షం/మోటకొండూరు :** క్రీడలతో మానసిక ఉల్లాసం పెరుగుతుందని మాటూరు సర్పంచ్ జన్నె సిద్ధులు అన్నారు. మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో మాటూరు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8న సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించబోతున్న క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాన్ని ఆయన యూత్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ ఎరుకల గణేష్, బైరపాక రవి, జంపాల చందు, బైరపాక సతీష్, మంతపూరి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేపలను వదిలిన ఎంపిడిఒ

**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా మండలంలోని దాచారం గ్రామ పంచాయతీ నందు యర్ర మాద భూపతి రెడ్డి అనే రైతుకు గతంలో ఫిష్ పాండ్ త్రవ్వించగా అట్టి ఫిష్ పాండ్ లో డిఆర్‌డిఎ ద్వారా పంపిణీ చేసిన చేప పిల్లలను శనివారం ఎంపీడీవో జి.వంశీధర్,ఏపీఓ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఫిష్ పాండ్‌లో వదలడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు భూపతి రెడ్డి పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఉన్నతమైన లక్ష్యాలు సాధించవచ్చు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలని నకిరేకల్ పట్టణ సిఐ వెంకటేష్ గౌడ్ సుచించారు. పట్టణంలోని శివాజీ నగర్‌లో ఉన్న ప్రభుత్వ బాలుర బీసీ సంక్షేమ వసతి గృహాన్ని ఆయన సందర్శించారు.జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నిర్వహించినఈకార్యక్రమంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి వసతి గృహ సౌకర్యాలు, భద్రత, పరిశుభ్రత అంశాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అద్దంకి సంజీవయ్య,సహాయ అధికారి ఎస్తేర్,వసతి గృహ వార్డెన్లు సైదులు,ప్రియదర్శిని,శ్వేతతదితరులుపాల్గొన్నారు.

## గాదరి కిషోర్ కుమార్‌కు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/అర్వపల్లి :** మాజీ జడ్‌పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌ను శనివారం హైదరాబాద్‌లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

## లైట్లు, ఫ్యాన్లు బహుకరణ



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని సోలిపేట గ్రామ పరిధిలోని రాముని తండా అంగన్వాడీ కేంద్రానికి వార్డు మెంబర్ ధీరావత్ స్వామి నాయక్ అంగన్వాడి కేంద్రానికి అవసరమైన లైట్లు, ఫ్యాన్లు, కరెంటు సామాగ్రిని సమకూర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలోని చదువుకునే పిల్లలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం చూసుకుంటుందని ఇలాంటి చిన్న చిన్న సమస్యలను తన సొంత నిధులతో సమకూర్చుతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పావని ఇంద్రసేనారెడ్డి, ఉప సర్పంచ్ చీర్ల శిరీష రాజు యాదవ్, వార్డ్ మెంబర్ ఆంజనేయులు గౌడ్, రమేష్ నాయక్, మమత మహేష్, సెక్రటరీ శ్రీనివాస్, నరేందర్ యాదవ్, రాజేష్ గౌడ్, ఈశ్వర్, ఆశ వర్కర్ తిరుమల, కారోబార్ భాగ్య, సౌజన్య, అంగన్వాడి టీచర్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా జిన్నా మల్లేష్ నియామకం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి పట్టణంలోని స్థానిక బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాలతో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్త నర్సింహ్మాస్వామి, భువనగిరి నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు సాబన్కార్ వెంకటేష్ భువనగిరి మండలం, బిఎన్ తిమ్మాపురం గ్రామ నివాసి జిన్న మల్లేశ్ ముదిరాజ్‌ని బిసి సంక్షేమ సంఘం భువనగిరి మండల అధ్యక్షులుగా నియమించారు. బిసి సంక్షేమం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేయాలని తెలియజేశారు.

## చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలం మోదినిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, శనివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆయన ఆహ్వానించారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలోవలిశెట్టి నాగయ్య, కుర్ర పర్శరాములు, చుక్క యల్లయ్య, పేర్ల యల్లయ్య, పేర్ల రవి, పేర్ల మురళి, పేర్ల వెంకటయ్య, పేర్ల శ్రవణ్, పేర్ల సైదులు, బరిశెట్టి సురేష్, బరిశెట్టి సత్యవతి,జెరిపోతుల జానయ్య. ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల పార్టీ యూత్ అధ్యక్షులు పేర్ల కృష్ణకాంత్,గ్రామ శాఖ అధ్యక్షులు వలిశెట్టి శ్రీనివాస్,8వ వార్డ్ మెంబెర్ బరిశెట్టి నాగరాజు మాజీ వార్డ్ మెంబెర్ వలిశెట్టి రేణుకనాయకులు చిమ్మట పవన్, వలిశెట్టి నాగరాజు, కుర్ర పర్శరాములు,కుర్ర సైదులు,వలిశెట్టి మహేష్, పేర్ల యల్లయ్య,అనుముల శ్రీను,వలిశెట్టి ఉపేంద్ర,బుచ్చాల రాజేష్,వలిశెట్టి పర్శరాములు,బరిశెట్టి సురేష్,బొడ్డుపల్లి సైదులు తదితరులు ఉన్నారు.



ప్రజాపక్షం/యాదాద్రి : యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ విభాగం రాచకొండ కమిషనరేట్ నుండి విభజించి యాదాద్రి జిల్లా ఏర్పాటు చేయడంతో జిల్లా నూతన ఎస్పీగా భాద్యతలు స్వీకరించిన అక్షాంశ్ యాదవ్‌ను జిల్లా కలెక్టర్ హనుమంత రావు శనివారం కలిసి సన్మానించారు.



## విలేకరి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మోత్కూర్ మండల ప్రజాపక్షం రిపోర్టర్ జిట్ట రాములు తండ్రి జిట్ట ఈదయ్య ఇటీవల మరణించడంతో శనివారం సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య, పొడిచేడు గ్రామ సర్పంచ్ జిట్ట సైదులు, పరామర్శించారు. వారితోపాటు ఎఐటియుసి జిల్లా నాయకులు రాములు, సిపిఐ గ్రామ కార్యదర్శి ఎర్ర బాబు, గద్దపాటి సుధాకర్, జిట్ట రమేష్, కందుకూరి బిక్షమయ్య, నాగేష్, జిట్ట పవన్, సైదులు, బద్దుల రవి పాల్గొన్నారు.

## ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు అందిస్తున్న రేవంత్ అన్న కానుక చీరలను శనివారం గారకుంటతండా గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ పంచాయతీ ఆవరణలో పంపిణీ చేశారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గత నెలలో పంపిణీ చేయలేదని, తిరిగి ఈ పథకంను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురభి సైదులు, బాణోతు సైదానాయక్, విఓఎ సుధాకర్ పాల్గొన్నారు.

## పదవీ విరమణ సన్మోత్సవం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ పట్టణంలోని రామగిరిలో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో నాగవెల్లి నాగమ్మ ఉపాధ్యాయురాలిగా పనిచేసి పదవి విరమణ పొందిన సందర్భంగా శనివారం పట్టణంలోని పోలీసు ఆడిటోరియంలో డ్వాబ్ చే నిర్వహించబడిన నల్లగొండ అంధుల పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబు రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి నాగవెల్లి నాగమ్మ చొక్కారవు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రావు,లయన్ అమర్నాథ్ రెడ్డి, పూర్వ విద్యార్థులు సైదులు, స్వామి నాయక్,రాజ్యలక్ష్మి,సతీష్, నరేష్,శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పరిశుద్ధతే మొదటి ప్రాధాన్యం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** గ్రామ పరిశుద్ధతే తన మొదటి లక్ష్యమని బోయినపల్లి సర్పంచ్ రజిత రమేష్ నాయక్ అన్నారు. స్పెషల్ సానిటేషన్‌లో భాగంగా శనివారం గ్రామంలో స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు

**-ఏఐ సాంకేతికతతో అతి వేగానికి చెక్**
**-10 ఫిట్ ఫుట్‌పాత్ ఏర్పాటు**
**-రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 30 జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గత మూడేళ్లలో సుమారు 3,200లకు పైగా ప్రమాదాలు జరిగాయని, 30 జంక్షన్లలో 50 శాతం పైగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని తెలిపారు. జంక్షన్ల వద్ద రోడ్డు భద్రత ప్రమాణాలు చేపడితే ప్రమాదాలు నియంత్రించవచ్చునన్నారు. 30 జంక్షన్ల వద్ద వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్, లేన్ మార్కింగ్, రాత్రి వేళల్లో సరిగ్గా కనిపించేందుకు ఏర్పాట్లు, ఆక్రమణల తొలగింపు, జీబ్రా క్రాసింగ్, సైన్ బోర్డ్స్, బ్లింకర్స్ ఏర్పాటు వంటి చర్యలు రాబోయే 15 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో 30 జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఒక వ్యక్తి చనిపోతే ఒక కుటుంబం తీవ్రంగా ప్రభావితం అవుతుందని దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి జంక్షన్‌ల వద్ద అవసరమైన తగు చర్యలు తీసుకోవాలన్నారు. జంక్షన్ల వద్ద భారీ వాహనాలు టర్నింగ్ సమయంలో రోడ్డు ఆక్రమణల వల్ల ప్రమాదాలు అవుతున్నట్లు గుర్తించామని వెంటనే అనుమతులు లేని నిర్మాణాలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు సైడ్ డస్ట్ వల్ల వాయుకాలుష్యం అధికమవుతుందని దీని నియంత్రణకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఖమ్మం నగరంలో రోడ్లపై ఎక్కడ పార్కింగ్ చేయడానికి అనుమతించవద్దని నో పార్కింగ్ ప్లేసులో పార్కింగ్ చేసే వాహనాలకు నిబంధనల ప్రకారం జరిమానాలు విధించాలన్నారు. ఏఐ సాంకేతికతను వాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతివేగంగా ప్రయాణించే వాహనాలను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి వైరా రోడ్డు వరకు 10 ఫిట్ ఫుట్‌పాత్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో వీలైనంత వరకు ఫుట్‌పాత్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. పాత బస్టాండ్ వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో పనిచేయని సిగ్నల్స్‌కు మరమ్మతులు వెంటనే చేపట్టాలని, జనవరి 15 నాటికి అన్ని ట్రాఫిక్ సిగ్నల్స్ పూర్తి స్థాయిలో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. వైన్ షాపుల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత షాప్ ఓనర్‌కు ఉంటుందని రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయరాదన్నారు. స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌తో పాటు ఓవర్ లోడింగ్ కాకుండా చూడాలన్నారు. విద్యా సంస్థల బస్సు ర్యాష్ డ్రైవింగ్ చేస్తే ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలిపేలా బస్సుల వెనక ఫోన్ నెంబర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలను ప్రోత్సహించేది సిపిఎం పార్టీనే..

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ**



**ప్రజాపక్షం/ మధిర :** ఖమ్మం జిల్లాలో హత్య రాజకీయాలను ప్రోత్సహించేది సిపిఎం పార్టీనే నని, అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్‌పై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు. శనివారం మధిరలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క మధిర నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేనివిధంగా కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయటం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోనే భట్టివిక్రమార్కకు శాంతి కాముకుడు అనే పేరు ఉందని, ఆ ప్రజాస్వామికంగా, హింసాత్మకంగా వ్యవహరించిన వ్యక్తి అసలే కాదన్నారు. శాంతియుతంగా గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోతున్న మహోన్నతమైన వ్యక్తి భట్టివిక్రమార్క అని అన్నారు. రాష్ట్రానికే ఉప ముఖ్యమంత్రిగా ఉండి అభివృద్ధికి దిక్సూచిగా ఉన్న భట్టిపై ఈ విధంగా మాట్లాడటం సరైన పద్దతి కాదన్నారు. గతంలో సిపిఎం అధికారంలో ఉన్న సమయంలో ప్రతి గ్రామంలో హత్య రాజకీయాలతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని, మధిర నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో పెళ్లికి పిల్లలను ఇవ్వాలంటనే ఆనాడు భయపడే పరిస్థితి ఉందని ఆరోపించారు. నేడు మధిర నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని అన్నారు. ఇప్పటికైనా సిపిఎం నాయకులు అభివృద్ధి ప్రదాత భట్టిపై అసత్య ప్రచారాలు మానుకుని మధిర నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, వైస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, నాయకులు యన్నం కోటేశ్వరరావు, కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్, మనుగోటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ ముచ్చట్లు..!

**-రిజర్వేషన్లపై తర్జనభర్జనలు**
**-ఓటర్ జాబితా విడుదలపై జోరుగా చర్చలు**
**-పుర: పోరుకు సిద్ధమంటున్న ఆశావాహులు**

**ప్రజాపక్షం/వైరా:** రాష్ట్రంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయబాట ఎగరవేసిన అధికారి కాంగ్రెస్ పార్టీ అదే ఊపుతో మున్సిపాలిటీ ఎన్నికల్లో అదే ఊపుతో కొనసాగించేందుకు సిద్ధమవుతుంది. అందుకు అనుగుణంగానే రాష్ట ఎన్నికల కమీషన్ ఓటర్ల జాబితా షెడ్యూలు విడుదల చేయడంతో కొత్త సంవత్సరంలో మున్సిపాలిటీలో పోటీ చసే ఆశావాహులకు తీపుకబుర్లు చెప్పినట్లు అయింది. జనవరి చివరి వరకు ఎన్నికల నోటీఫికేషన్ విడుదల అయ్యేటట్లు, ఫిబ్రవరి మొదటి వారంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలోనే వైరా మున్సిపాలిటీలో చైర్మన్ కౌన్సిలర్ పోటీ చేయాలని అనుకున్న ఆశావాహులు రిజర్వేషన్లపై జోరుగా చర్చలు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలు పురపోరుకు సిద్ధమవుతున్నాయి. ఈ పురపోరులో పొత్తులు కలిసి వచ్చే పార్టీలతో చర్చలకు కూడా సిద్ధమవుతున్నాయి. ఓటర్ల జాబితా ముసాయిదా మున్సిపాలిటీ కార్యాలయంలో ఇప్పటికే విడుదల చేశారు. అయితే రిజర్వేషన్ల ఏర్పాటుపై ఆయా పార్టీలు తర్జనబర్జన పడుతున్నాయి. ఆయా పార్టీల నాయకులు పాత రిజర్వేషన్లు ఉంటాయా, కొత్త రిజర్వేషన్లు వస్తాయా అనేది ఆశావాహుల్లో చర్చ జరుగుతుంది. వైరా




మున్సిపాలిటీ చైర్మన్ పీఠం ఏ వర్గానికి రిజర్వేషన్ అవుతుందా అనే దానిపై ప్రతి ఇద్దరు కలిసిన చోట అదే చర్చ కొనసాగుతూ ఉంది. మరల ఎస్సీ సామాజిక వర్గానికి వస్తుందా లేదా జనరల్ అవుతుందా, బిసిగా మారుతుందా, ఎస్టీగా ఉంటుందా అనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మరోపక్క అధికార కాంగ్రెస్ పార్టీలో రిజర్వేషన్ ఏదైనాప్పటికీ చైర్మన్ పీఠం కోసం పెద్ద ఎత్తున పోటీ పడుతున్నారు. ఓసి, బిసి రిజర్వేషన్లు వస్తే ఎవరిని రంగంలోకి దింపాలి అనే దానిపై జోరుగా చర్చలు జరుగుతూ ఉన్నాయి. మున్సిపాలిటీలో 20వ వార్డులు ఉన్నాయి. 20 వార్డుల రిజర్వేషన్ పాత పద్ధతే ఉంటుందా, లేదా కొత్త పద్దతుల్లో రిజర్వేషన్ మారుతాయి అనే దానిపై మాజీ కౌన్సిలర్‌లలో ఓ రకమైన ఆందోళన నెలకొందని చెప్పవచ్చును. మరోపక్క నూతనంగా కౌన్సిలర్ల బరిలో దిగేందుకు చూస్తున్న వారు ఏ రిజర్వేషన్ అయినా ఏ వార్డు నుంచి పోటీ చేయాలనే దానిపై సమాలోచనలు జరుపుతున్నారు. ఏది ఏమైనప్పటికీ వైరా మున్సిపాలిటీలో మున్సిపాలిటీ పీఠం ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే.

# సిపిఐ శత వసంత ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేద్దాం : సాబీర్ పాషా



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఈనెల 18న ఖమ్మం నగరంలో జరిగే సిపిఐ శత వసంత ఉత్సవాల ముగింపు సభను జయప్రథం చేద్దామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. శనివారం జిల్లాలో ప్రారంభమైన ప్రచార జాత సాయంత్రానికి భద్రాచలం చేరుకుంది. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో సాదనపల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో సిపిఐ ఆవిర్భవించి వందేళ్లయ్యిందని, ఈ వందేళ్లలో పీడిత,తాడిత ప్రజల పక్షాన అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. భద్రాచలం ప్రాంతానికి, సిపిఐకి విడదీయరాని అనుబంధం ఉందని, ఈ ప్రాంతం నుండి పార్లమెంట్‌కు సిపిఐ ప్రతినిధులను పంపారని గుర్తు చేశారు. భద్రాచలాభివృద్ధిలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతాభివృద్ధికి చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలన్నారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో భద్రాచలాన్ని అశాస్త్రీయ పద్దతిలో ముక్కలు చెక్కలు చేశారని, ఏపిలో విలీనం చేసిన ఐదు గ్రామపంచాయితీలను తెలంగాణలోని భద్రాచలంలో తిరిగి కలపాలన్నారు. రాముడు ఇక్కడుంటే రాముని భూములు ఆంధ్రాలో ఉన్నాయని, తద్వారా అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలుగుతోందని, కనీసం చెత్తవేసుకునేందుకు జానెడు జాగ లేదన్నారు. పాలకులు తలుచుకుంటే ఇది చిన్న పని అని, కేంద్రం కావాలనే తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని అన్ని భూములకు మళ్లించాలని, ఆ తర్వాతే ప్రక్కకు తీసుకెళ్లాలని చెప్పారు. ఈ వందేళ్ల పాటు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన సిపిఐ,రాబోయే వందేళ్ల పాటు ప్రజాక్షేత్రంలో మనగలదని, ప్రజా ఆశీర్వాదమే పార్టీకి బలమని చెప్పారు. ఖమ్మంలో ఐదు లక్షల మందితో ముగింపు సభ జరగనుందని, దేశ విదేశాలకు చెందిన కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరువుతున్నారని చెప్పారు. ఈ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున ప్రజలను తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, నాయకులు వీశంశెట్టి పూర్ణచంద్రరావు, మున్నా లక్ష్మీ కుమారి, మీసాల భాస్కర్ రావు, మువ్వా వెంకటేశ్వరరావు, శోభన్, గుంజా ఏడు కొండలు, కొక్కిరేని అశోక్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

**దుమ్ముగూడెంలో :** కమ్యూనిస్టుల పాలనను ప్రపంచ దేశాలు కోరుకుంటున్నాయని కమ్యూనిస్టులు లేరనే వారికి ఇదో చెప్పపెట్టువంటిదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. ప్రచారం జాత దుమ్ముగూడెం మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా మండల కార్యదర్శి బొల్లోజు వేణు పార్టీ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ సిపిఐ నూరేళ్ల ఉత్సవ ముగింపు సభను జయప్రథం చేసేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. త్యాగాలతో పునీతమైన ఈ పార్టీ మరో పందేళ్ల పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున నూతన ఉత్తేజంతో ఉద్యమిస్తుందన్నారు. ఈ ప్రాంతలో పేదలు, గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు సిపిఐ ఆధ్వర్యంలో జరిగాయని, పోడు భూములకు పట్టాలు, పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పేందుకు పార్టీ అగ్రభాగాన నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, నాయకులు వీశంశెట్టి పూర్ణచంద్రరావు, మున్నా లక్ష్మీ కుమారి, మువ్వా వెంకటేశ్వరరావు, నోముల రామిరెడ్డి, తాటిపూడి రమేష్, అజ్మీర శైలజ, కుంజా కనకరత్నం, పాయం వెంకటేష్, గొంది నాగేశ్వరరావు, కొర్సా కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పి బంక్‌లో పెట్రోలు కొలతలు తేడాపై ఫిర్యాదు

**- తనిఖీ చేసిన మధిర సివిల్ సప్లై డిటి**



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల కేంద్రంలోని హెచ్‌పి బంక్‌లో గత కొన్ని రోజులుగా పెట్రోల్ కొలతల్లో అవకతవకలు జరుగుతున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అయినా సంబంధిత బంక్ యజమానులు వినియోగదారుల మాటలను పట్టించుకోక వారి ఇష్టానుసారంగా వ్యవహరించడంతో సమస్య జఠిలమైంది. ఇదే క్రమంలో శనివారం కృష్ణాజిల్లా పెద్దాపురం గ్రామానికి చెందిన వినియోగదారుడు చెరుకుమల్లి నరేష్ తన ద్విచక్ర వాహనానికి 8లీటర్లు పెట్రోల్ కొట్టించగా పెట్రోల్ తగ్గినట్లు అనుమానం వచ్చి రీడింగ్‌ను పరిశీలించగా బంక్ సిబ్బంది సరైన సమాధానం చెప్పకుండా ఆ రీడింగ్‌ను మార్చి వేయడంతో అతనికి అనుమానం వచ్చి సిబ్బందితో వారించటంతో వివాదం ముదిరింది. వినియోగగదారుడు వెంటనే ఎర్రుపాలెం తహశీల్దార్‌కు, మధిర సివిల్ సప్లయి అధికారులకు, స్థానిక ఎస్సైకు సమాచారం ఇవ్వడంతో సంబంధిత అధికారులు బంక్ వద్దకు వచ్చి ప్రజల సమక్షంలో విచారణ జరిపి బంక్‌లో ఉన్న సిబ్బందిని జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వినియోగదారులు వందలాది మంది చేరుకుని బంక్ యాజమానుపై పలు ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు పై అధికారులతోమాట్లాడి సోమవారం వరకు బంక్‌లో ఎటువంటి అమ్మకాలు చేయకూడదని ఆదేశాలు జారీ చేశారు. డిటి ప్రసన్న మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యత ప్రమాణాలను, కొలతలను పరీక్షించుకునే హక్కు ఉందన్నారు. సోమవారం బంక్ వద్ద తనిఖీలు నిర్వహించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార ఎఎస్ఐ కె.చంద్రశేఖర్, సిబ్బంది నరేష్, ఉపేందర్, సాబీర్‌ఖాన్, జిపిఓలు బాలయ్య, శ్రీనివాస్‌రాజు, వినియోగదారులు పాల్గొన్నారు.